క్లుప్తంగా

నేడు దివ్యాంగులకు బస్‌పాస్ మేళా

సంగెం : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దివ్యాంగులకు ఆర్టీసీ ఉచిత బస్‌పాస్ జారీ కోసం మేళా నిర్వహిస్తున్నట్లు హనుమకొండ డిపో మేనేజర్ టి. బాబునాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. నేడు(మంగళవారం) సంగెం గ్రామపంచాయతీ ఆవరణలో బస్‌పాస్‌లు జారీ చేస్తామన్నారు.

మూగ మహిళ అప్పగింత



కాశీబుగ్గ సెంటర్ : గతేడాది డిసెంబర్ 13న సంగెం మండలం కాపులకనపర్తిలో ఒంటరిగా ఉన్న మూగ మహిళను గ్రామస్తుల సహకారంతో సఖి కేంద్రం సిబ్బంది చేరదీశారు. మాటలు రాకపోవడంతో ఆమె తన చిరునామా తెలపకపోవడంతో జిల్లా సంక్షేమ శాఖ అధికారులు మార్చి 8న ఆధార్ సెంటర్‌కు తీసుకు వెళ్లి బయోమెట్రిక్ ద్వారా తన చిరునామాను గుర్తించారు. కాగా సోమవారం కలెక్టర్ సమక్షంలో మహిళను ఆమె కుటుంబీకులను పిలిపించి అప్పగించినట్లు ఎం.శారద తెలిపారు.

ప్రింటర్ బహూకరణ



రాయపర్తి : మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 1992–93బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు ప్రింటర్, స్కానర్, కాపీయర్‌ను సోమవారం బహూకరించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కోసం ఎస్‌ఆర్‌ఆర్ ఇన్‌ఫ్రా ఎండీ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో అందించారు.

ఒకరి అరెస్ట్

ఖానాపురం : కోడలిపై దాడి చేసి వేడినీళ్లు మీద పోసిన మహిళను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన సంధ్య, అత్త సుహాసిని మధ్య మార్చి 3న తగాదా జరిగింది. దీంతో సంధ్యపై అత్త సుహాసిని దాడి చేసి వేడినీళ్లు పోసింది. దీంతో కోడలికి తీవ్ర గాయాలైన విషయం విధితమే. కాగా సంధ్య తల్లి కనకతార ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి సుహాసిని అరెస్ట్ చేసి సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

బైక్ అదుపుతప్పి యువకుడి దుర్మరణం

మామునూరు: మూలమలుపు వద్ద బైక్ అదుపు తప్పి చెట్టును బలంగా ఢీకొనగా యువకుడు దుర్మరణం చెందిన ఘటన వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామ శివారులో సోమవారం జరిగింది. స్థానికులు, పోలీసులు కథనం ప్రకారం.. వరంగల్ జిల్లా సంగెం మండలం నార్లవాయి గ్రామానికి చెందిన పసుల నాగరాజు వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామంలో బంధువుల ఇంట్లోని శుభకార్యానికి సోమవారం వెళ్లి తిరిగి సాయంత్రం హనుమకొండకు వస్తుండగా చెన్నారం గ్రామ శివారులోని మూలమలుపు వద్ద బైక్ అదుపు తప్పి చెట్టును బలంగా ఢీకొట్టింది. దాంతో నాగరాజు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం మార్చురీకి తరలించారు.

అంగన్‌వాడీ టీచర్‌ను తొలగించాలి

ఖానాపురం : మండలంలోని గొల్లగూడెం తండాలోని అంగన్‌వాడీ టీచర్‌ను వెంటనే తొలగించాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు సోమవారం వరంగల్‌లోని గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఖానాపురంలో ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన పద్మ మానసిక దివ్యాంగురాలు అని, ప్రభుత్వం నుంచి పెన్షన్ తీసుకుంటుందని తెలిపారు.కాగా గ్రామంలోని అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తుందని, టీచర్‌గా సదరు మహిళ అనర్హురాలని తెలిపారు. టీచర్‌గా నిర్వహించే అర్హతలు లేవని, అధికారులు స్పందించి సంబంధిత మహిళపై చర్యలు తీసుకోవాలని కోరారు.

విజయవంతం చేయాలి

నల్లబెల్లి : ఈ నెల 27, 28వ తేదీలో నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ కల్లెపల్లి ప్రణయ్‌దీప్ మాదిగ అన్నారు. కోరారు.

కరాటేతో ఆత్మరక్షణ

నల్లబెల్లి : సమాజంలో బాలికలపై అఘాయిత్యాలు పెరుగుతున్న నేపథ్యంలో బాలికలకు కరాటే ఆత్మరక్షణకు దోహదపడుతుందని ఎంపీపీ ఊడుగుల సునీత అన్నారు. షిటోకాన్ జపాన్ కరాటే డూ ఇండియా హంబు సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో జిల్లా స్థాయి బాలికల కరాటే పోటీలు సోమవారం జరిగాయి. ఈ పోటీలను ఎంపీపీ ప్రారంభించి మాట్లాడారు.

స్వయం పాలన దినోత్సవం



చెన్నారావుపేట: విద్యార్థులతో హెచ్‌ఎం సరళ, ఉపాధ్యాయులు



దుగ్గొండి: ఉన్నత పాఠశాలలో..



నర్సంపేట రూరల్ : గురిజాల హైస్కూల్‌లో స్వయం పరిపాలనలో పాల్గొన్న విద్యార్థులు

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని గురిజాల జిల్లా పరిషత్ సెంకడరీ పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోడిశాల మమతసదానందం, ఎస్‌ఎంసీ చైర్మన్ రాములు, ప్రధానోపాధ్యాయుడు గుడిపూడి రాంచందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరంగల్ (పర్వతగిరి) : మండలంలోని కల్లెడ ఆర్‌డీఎఫ్ హైస్కూల్లో విద్యార్థులకు సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. డీఈఓగా ఎన్.అనూష, కరస్పాండెంట్‌గా టి.చరణ్య, ఎంఈఓగా వి.రాజేష్, హెచ్‌ఎంగా ఎం.లక్ష్మిప్రసన్న, విద్యార్థులు ఉపాధ్యాయులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అశోకాచారి, ప్రధానోపాధ్యాయుడు మహేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈఓగా మౌలిక్, హెచ్‌ఎంగా తేజస్వీ పనిచేయగా 25 మంది ఉపాధ్యాయులుగా పనిచేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జల్లీ హైస్కూల్‌లో..

చెన్నారావుపేట : మండలంలోని జల్లీ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. తరగతి గదులలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధించిన తీరు ఆకట్టుకుంది. హెచ్‌ఎంగా బోడ సురేష్, డీఈఓగా అడ్డూరి రచన, దమయంతి, రాజేశ్వరి, చిట్టి, అఖిల, రాహుల్, బిందు, హర్షిత, తేజ, ఆశ్రిత, అర్చన, సాజహాన్, శ్రీ సాయి, మన్మయిలు ఉపాధ్యాయులుగా శ్రీరాం, అంజలిలు పీఈటీలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సరళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌ను అందుబాటులోకి తేవాలి



అదనపు కలెక్టర్ శ్రీవత్సకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నర్సంపేట : ఆజంజాహి మిల్లు మైదానంలో కలెక్టరేట్ సమీకృత భవన సముదాయాలను తక్షణమే నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఎంసీపీఐ(యూ) కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్ డిమాండ్ చేశారు. జిల్లా సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తూ, పాలక పార్టీలు జిల్లాకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంసీపీఐ(యూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర సోమవారం రెండో రోజు హనుమకొండలోని కలెక్టరేట్ గేటు వద్దకు చేరుకుంది. ఈ మేరకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్ శ్రీవత్సకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు అనేక ఆశాజనకమైన వాగ్దానాలు చేసిన బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలు గద్దెనెక్కిన తర్వాత విస్మరించాయన్నారు. ప్రజలపై భారాలు వేయడమే కాకుండా ప్రభుత్వ ఆస్తులను కారు చౌకగా ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కొత్త కొత్త పథకాల పేరుతో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ క్రమంలో డబుల్ బెడ్రూం పథకాన్ని అమలు చేయకుండా కొత్తగా ఇంటి నిర్మాణానికి రూ.3లక్షలు ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పెరిగిన ధరల నేపథ్యంలో చిన్న ఇల్లు నిర్మించాలంటే కనీసం రూ.10లక్షలు అవసరం అవుతాయని తెలిపారు. జీఓ 58కింద రెండు, మూడు దఫాలుగా పేదలు చేసిన దరఖాస్తులు సర్వే చేసి సంవత్సరాలు గడుస్తున్నా నేటికి ఏ ఒక్క పేదవాడికి పట్టా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. పైగా మళ్లీ దరఖాస్తు తీసుకుంటామని ప్రకటించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే దరఖాస్తు చేసిన పేదలందరికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున, కనకం సంధ్య, మంద రవి, నాగెల్లి కొమురయ్య, కందికొండ కుమారస్వామి, మహ్మద్ ఇస్మాయిల్, గుగులోతు అరుణ్‌నాయక్, కంకణాల మల్లికార్జున్, మార్త నాగరాజు, మనమ్మ, సురేష్, వంశీ, రాజు, బత్తిని కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

చెన్నారావుపేట : మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన కరెడ్ల ఈరమ్మ(74)అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. కాగా ఆమె మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్‌నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, ఉప సర్పంచ్ వీరన్ననాయక్, వెంకన్న, పెద్ద వీరు, సురేష్, ముత్యం భద్రయ్య, పూల్‌సింగ్‌లు ఉన్నారు. అలాగే లింగగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పసునూరి యాకయ్య అనారోగ్యంతో మరణించాడు. కాగా నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, సర్పంచ్ మాదారపు భాస్కర్, యూత్ మండల అధ్యక్షులు బండి హరిష్, మాజీ సర్పంచ్ చంద్రయ్య, అశోక్, మధులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

బియ్యం అందజేత

చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ దుడ్డె శోభన్ తల్లి ఇటీవల మృతి చెందింది. కాగా ఆటో యూనియన్ బాధ్యులు సోమవారం రూ.10 వేల సాయంను అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సిద్ద ఉపేందర్, ఉపాధ్యక్షుడు వైనాల రాజేష్, కార్యదర్శి ముదురుకోళ్ల భిక్షపతి, భాషా, కందిక శేఖర్, రాజేందర్, సాధు రాజు, వల్ల ఉప్పలయ్య, రాజు, సంపత్, కుమారస్వామి ఉన్నారు.

ఖానాపురం : మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన కోమల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా బాధిత కుటుంబాన్ని ఎంపీపీ ప్రకాశ్‌రావు సోమవారం పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకుడు భూస అశోక్‌యాదవ్, కొమ్మాలు, తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థికసాయం

సంగెం : మండల కేంద్రానికి చెందిన ఫొటోగ్రాఫర్ చిట్టిమళ్ల వినోద్ గుండెపోటుతో ఆదివారం మృతి చెందాడు. కాగా సోమవారం వినోద్ మృతదేహంపై ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ బాధ్యులు పూలమాల వేసి నివాళులర్పించి, రూ.13,500ల నగదు అందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మునుకుంట్ల కోటేశ్వర్, సభ్యులు, రాజు, అభిరాజు, మహేందర్, రమేష్, దేవేందర్ పాల్గొన్నారు.

'కంటి వెలుగు' శిబిరం ప్రారంభం

వరంగల్(పర్వతగిరి) : కంటి వెలుగును గ్రామస్తులు వినియోగించుకోవాలని సర్పంచ్ జ్యోతిలకుపతి అన్నారు. ఈ మేరకు మండలంలోని మూడెత్తుల తండాలో కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. అనంతరం వైద్య సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోహన్‌రావు, ఉపసర్పంచ్ దేవీలాల్, కార్యదర్శి సుమన్, వార్డు సభ్యులు, ఏఎన్‌ఎం ప్రమీల, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

వరంగల్ (పర్వతగిరి) : మండలంలోని ఏనుగల్ గ్రామంలో ఈనెల 16, 17, 18తేదీల్లో జరిగే శ్రీగంగమ్మతల్లి ఉత్సవమూర్తి, విమాన శిఖర ఎల్లమ్మ ధ్వజస్తంభ యంత్ర ప్రతిష్ఠ మహోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు సోమవారం బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బానోత్ సింగ్‌లాల్, దేవాలయ వైస్ చైర్మన్ శీలం నాగరాజు, కార్యదర్శి వక్కల రాజు, కోశాధికారి పెండ్లి రమేష్, కమిటీ సభ్యులు పెండ్లి రవి, ఎంపీటీసీ కోల మల్లయ్య, బీఆర్‌ఎస్ పార్టీ యువత అధ్యక్షుడు గూడ నరేందర్‌వర్మ, తదితరులు పాల్గొనారు.

అనుచిత వ్యాఖ్యలపై ఫిర్యాదు

వర్ధన్నపేట : బీజేపీ నేతల సతీమణులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై సోమవారం బీజేపీ నాయకులు వర్ధన్నపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రామారావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ నేతల సతీమణులను దూషించారని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇందులో భాగంగా దూషించిన ఎమ్మెల్యే లింగయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండేటి సత్యం, పెద్దూరి రాజు, బోంపెల్లి దేవేందర్‌రావు, ఎలిషాల రాకేష్, పిట్టల రాజు, మల్లెపాక అనిల్, ఆంగోత్ దేవేందర్, కర్ర సోమిరెడ్డి, తేజా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లంద ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న మల్లెపాక వైష్ణవి, దోర్ణం వర్షితలు ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్ షిప్‌నకు ఎంపికైనట్లు హెచ్‌ఎం విజయ, స్కాలర్‌షిప్ ఇన్‌చార్జ్ ఉమాదేవి తెలిపారు.

స్కాలర్ షిప్‌నకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు తాళ్లపల్లి నిఖిత, ధరావత్ హరిత నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్‌ఎంఎంఎస్)కు ఎంపికై నట్లు ప్రధానోపాధ్యాయుడు కొర్ర సారయ్య తెలిపారు.

గీసుకొండలో..

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్‌ఎంఎంఎస్)పొందటానికి ఎంపికైనట్లు హెచ్‌ఎం సుజాత తెలిపారు.

జీపీ కార్మికులతో పనిచేయించాలి

చెన్నారావుపేట : ప్రభుత్వ పాఠశాలల్లో జీపీ కార్మికులతో శుభ్రం చేయించాలని మండల నోడల్ ఆఫీసర్ ఉంద్రాతి సృజన్ తేజ అన్నారు. ఈ మేరకు మండలంలోని కోనాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఆంజనేయులు, సర్పంచ్ వెల్దె సుజాత, ఎస్‌ఎంసీ చైర్మన్ జన్ను రవీందర్, కమిటీ సభ్యులు రాగి రాజు, ఎడ్ల మధూకర్‌రెడ్డి, కార్యదర్శి రాజు, సిబ్బంది రవి, ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, అజాం, సుష్మ, సీఆర్‌పీ సంపత్, స్వామి, తదితరులు ఉన్నారు.

సోలార్ లైట్ల పంపిణీ

దుగ్గొండి : మండలంలోని నాచినపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదోతరగతి విద్యార్థులకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమకూర్చిన సోలార్ లైట్లను ఎంపీపీ కాట్ల కోమల సోమవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పెండ్యాల మమతారాజు, ఎంపీటీసీ నాగరబోయిన మమతామోహన్, ఉప సర్పంచ్ జంగ రాజిరెడ్డి, హెచ్‌ఎం దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిరుమర్తి లింగయ్యపై ఫిర్యాదు

రాయపర్తి : నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సతీమణి, బీజేపీ నాయకుల సతీమణులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకుగాను సోమవారం ఆ పార్టీ నాయకులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. తమ మనోభావాలను కించపరిచినందుకుగాను నకిరేకల్ లింగయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి, నూనె అనిల్, మంచాల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాల పంపిణీ

ఖానాపురం : త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుసంధ గ్రంథాలు చదివి ప్రబోధానంద యోగీశ్వరుల ప్రసంగాలు విని ఆత్మజ్ఞానాన్ని తెలుసుకొని ప్రజలంతా జ్ఞానులుగా మారాలని త్రైత సిద్ధాంత ఇందూ జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఓంప్రకాశ్ అన్నారు. ఈ మేరకు మండలంలోని మంగళవారిపేటలో సోమవారం త్రైత సిద్ధాంత భగవద్గీత ఆధ్యాత్మిక గ్రంథాలపై ప్రచారం నిర్వహించి గ్రంథాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సభ్యులు సుధాకర్, శంకర్, రామాచారి, శ్రీనివాస్, విక్రమ్, వెంకన్న, చైతన్య, విమల, పద్మ, నిర్మల, శశిరేఖ, రోహిణి, పూర్ణిమ పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

గీసుకొండ : కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి జాతరలో ప్రభుత్వం అనుమతి లేకుండా అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మండల కార్యదర్శి, బీసీ సెల్ నాయకుడు సాయిలి ప్రభాకర్ సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై పరకాల ఎక్సైజ్ ఎస్సై, సీఐలకు ఫోన్ చేసినా వారు స్పందించడం లేదన్నారు. వెంటనే అనుమతి లేకుండా జాతరలోమద్యం విక్రయాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

మానవతా విలువలు పెంపొందించుకోవాలి

వర్ధన్నపేట : మానవతా విలువలను పెంపొందించుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సామాజిక సేవా కార్యకర్త బంక మాణిక్యం అన్నారు. సోమవారం మండలంలోని ఇల్లంద కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మానవత విలువలపై అవగాహన కల్పించారు. క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ కరుణశ్రీ, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో అంతర్గత విభేదాలు

నల్లబెల్లి : మండలంలోని నారక్కపేట, నల్లబెల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీలో అంతర్గత విభేదాలు బయటపడ్డాయి. సోమవారం నారక్కపేట గ్రామంలో సర్పంచ్ కుమారుడు వక్కల చంద్రమౌళి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతున్నాడనే ఆరోపణల నేపథ్యంలో సస్పెండ్ చేస్తున్నట్లు బీఆర్‌ఎస్ నారక్కపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు కారుకూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పెంట శివ, ప్రధాన కార్యదర్శి తిప్పారపు రాంబాబులు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. కాగా ఈ ప్రకటనతో తనకు ఎలాంటి సంబంధం లేదని, తన సంతకం ఫోర్జరీ చేశారని కారుకూరి శ్రీనివాస్ తెలియజేశాడు. ఈ మేరకు టీఆర్‌ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ ఊడుగుల ప్రవీణ్‌ను వివరణ కోరగా.. వక్కల చంద్రమౌళిపై నారక్కపేట గ్రామ కమిటీ కొన్ని ఆరోపణలు మండల పార్టీ దృష్టికి తీసుకవచ్చారు. కానీ ఇప్పటి వరకు చంద్రమౌళిపై ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోలేదని తెలియజేశాడు. ఇదిలా ఉండగా.. నల్లబెల్లి గ్రామ పార్టీలో నాయకుల మధ్య విభేదాలు బయటపడ్డాయి. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నల్లబెల్లి మండల పర్యటన సమాచారం ఇవ్వడంలేదని, గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులలో తమకు భాగస్వామ్యం కల్పించడంలేదని నాయకులు మండల బాధ్యుల దృష్టికి తీసుకవెళ్లారు. ఈ మేరకు మండల బాధ్యులు నల్లబెల్లి గ్రామ పార్టీ ముఖ్య నాయకులతో సోమవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం నుంచి మంజూరైన అభివృద్ధి పనులు చేసేందుకు ఆసక్తి ఉన్నవారు గ్రామ పార్టీని సంప్రదించాలి, పార్టీ నాయకులు సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

యువతపై 'సోషల్ మీడియా' ప్రభావం



మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

నర్సంపేట : సోషల్ మీడియాలో ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు కూడా ఉన్నాయని సిద్దార్థ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ గోగుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని సిద్దార్థ డిగ్రీ, పీజీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సోమవారం యువతపై సోషల్ మీడియా ప్రభావం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో ఎక్కువ సేపు గడపడం ద్వారా అనేక సమస్యలు వస్తాయన్నారు. తద్వారా మనిషి మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని అనేక పరిశోధనలు తేల్చి చెప్పాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న స్నేహితులు, కుటుంబ సభ్యులతో కమ్యూనికేట్ అవ్వడానికి ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండడానికి సోషల్ మీడియా ఎంతగానో ఉపయోగపడుతున్నప్పటికి ఇది వ్యక్తుల్లో ఒంటరితనం, డిప్రెషన్‌కు కారణం అవుతందని తెలిపారు. అనేక మంది నిద్రలేమికి కారణం అవుతుందని అనేక అధ్యయనాలు పేర్కొన్నాయన్నారు. ప్రస్తుత విద్యార్థులు మొబైల్స్‌కు దూరంగా ఉండి వారి భవిష్యత్ లక్ష్యాలను ఎంచుకునే విధంగా పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి పెండెం రాజేష్, అధ్యాపకులు మచ్చిక సునీల్, సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల నిరసన

నర్సంపేట రూరల్ : కామారెడ్డి జిల్లా బీబీపేట గ్రామానికి చెందిన జీపీ సిబ్బంది కొంగర బాబు వేతనాలు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక గ్రామపంచాయతీ ఆవరణలోనే ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన ఆత్మ శాంతించాలని కోరుతూ నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామ పంచాయతీ వర్కర్స్, హెల్పర్స్ నల్ల బ్యాడ్జీలు ధరించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ ఉల్లెరావు రాజయ్య, సిబ్బంది రాజు, లక్ష్మీనారాయణ, ఎన్ సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో జీపీ కార్మికుడి మృతి

చెన్నారావుపేట: మండలంలోని ఎల్లాయగూడెం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు ఇరుకాల రాజు(30) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. కాగా రాజు తల్లిదండ్రులు ఇద్దరు గతంలోనే మరణించారు. ఎవరు లేని స్థితిలో రాజు దీనాస్థితిలో మరణించాడు. రాజు బంధువుల సమక్షంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. కాగా సర్పంచ్ మంద జయ జనార్దన్, ఉప సర్పంచ్ కందికొండ విజయ్‌కుమార్ తో పాటు వార్డు సభ్యులు నివాళులు అర్పించారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

గీసుకొండ : మండలంలోని పంచాయతీ ఉద్యోగులు సోమవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.కామారెడ్డి జిల్లా బీబీపేట మండల గ్రామపంచాయతీ వాటర్‌మన్ కొంగరి బాబు చాలీచాలని వేతనంతో ఇబ్బంది పడుతూ పంచాయతీ కార్యాయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి మృతికి సంతాపంగా, ప్రభుత్వ తీరును నిరసిస్తూ తాము పనులను బంద్ చేశామని జీపీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి అలీ తెలిపారు. సంఘం మండల అధ్యక్షులు కనకాచారి, కమిటీ సభ్యులు కుమ్మరికుంట్ల రమేశ్, చెంచు రాజయ్య, సంతోష్, రాజు, సదానందం, సిబ్బంది పాల్గొన్నారు.

మొల్లమాంబ జయంతి ఉత్సవాలు



నర్సంపేట: నివాళులర్పిస్తున్న బాధ్యులు



వర్ధన్నపేటలో..

నర్సంపేట : తొలి మహిళా కవయిత్రి శ్రీశ్రీ కుమ్మరి ఆతుకూరి మొల్లమాంబ జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద సోమవారం శాలివాహన కుమ్మరి సంఘం మండల కమిటీ అధ్యక్షుడు చిలువేరు కొమ్మాలు అధ్యక్షతన మొల్లమాంబ చిత్రపటానికి పూలమాల వేసి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందికొండ తిరుపతి, చిలువేరు కుమారస్వామి, చిలువేరు వెంకటేశ్వర్లు, ఓదెల చంద్రయ్య, సారంగం, శివ, పర్శరాములు, రవి, విజయ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : కుమ్మరి సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ తొలి తెలుగు కవయిత్రి మొల్ల జయంతి వేడుకలను సోమవారం వర్ధన్నపేట పట్టణంతో పాటు ఇల్లంద గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మొల్ల చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు నాంపెల్లి రాములు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి కుల సంఘం పెద్దలు పాల్గొన్నారు.

'పది' పిల్లలే.. పంచె.. పరికిణీల్లో..



పెళ్లి వేడుకకు.. శుభకార్యానికి ముస్తాబై బయలుదేరినట్లు ఉన్న వీరంతా నాచినపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు. వార్షిక పరీక్షలు దగ్గరపడుతుంటే ఇంతగా తయారుకావడం అవసరమా అంటే.. అవుననే సమాధానం వస్తోంది. నిత్యం స్కూల్ డ్రెస్‌లలో కనిపించే వీరు సోమవారం పాఠశాలలో జరిగిన వీడ్కోలు కార్యక్రమానికి ఇలా పంచెకట్టు, పరికిణీల్లో కనిపించి సంస్కృతీ సంప్రదాయాన్ని ఉట్టిపడేలా చేశారు. నానాటికీ కనుమరుగవుతున్న సంప్రదాయాన్ని ఇప్పటి నుంచి అలవాటు చేస్తే భవిష్యత్ తరాలు గుర్తుంచుకుంటాయని, ఇది మంచి పరిణామమని గ్రామస్తులు అభినందించారు. - దుగ్గొండి

రైతులకు నష్టపరిహారం అందించాలి

నర్సంపేట రూరల్ : గతేడాది వడగళ్ల వానతో దెబ్బతిన్న పంటల నష్టపరిహారం రెండు కోట్లు మంజూరై కలెక్టర్ ఖాతాలో జమ అయినప్పటికి, ఎమ్మెల్యే ఒత్తిడి మేరకే రైతుల ఖాతాలో ఇప్పటి వరకు డబ్బులు వేయలేదని నర్సంపేట కిసాన్ సెల్ అధ్యక్షుడు ముత్తినేని వెంకటేశ్వర్లు అన్నారు. నర్సంపేట మండలంలోని మాధన్నపేట గ్రామంలో శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో రైతుల పంటల పరిహారంపై పెద్ది రాజకీయ గ్రహణం వీడాలని కోరుతూ నవగ్రహాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు రావాల్సిన నష్టపరిహారాన్ని నర్సంపేట ఎమ్మెల్యే గ్రహణం పట్టిందని అందుకే రైతుల బ్యాంక్ ఖాతాలో పడకుండా నిలుపుదల అయిందని దుయ్యపట్టారు.